# ఆమె!

శ్రీ ఆమంచెర్ల మల్లికార్జునరావు

ఆమెను చూచి చాలా దినాలైంది. నా కాలేజీ చదువురోజుల్లో ప్రతినిత్యం - మా బస్సు స్టాపింగ్‌వద్ద తారస పడడం మామూలు. సన్నగా, నాజుగ్గా వుండి - చేతుల్లో పుస్తకాలు పూవుకుంటు ఉల్లాసంగా కనిపించే ఆమె నాకు పరిచయమే. కాని నేను నా మెడిసిన్ మూడవ సంవత్సరానికి వచ్చేసరికి - ఆమె కనుపించడం మానివేసింది. కొన్ని దినాల వరకూ ఆమె వస్తుందనే ఆశ నాలో అత్యంత ఆశాజనకంగా వున్నా, క్రమేపీ, అది సబ్బు బుడగలలా విచ్చి పోయింది. కొన్ని దినాలకు ఆమెనే మరచిపోయాను.

కాలేజీ చదువు పరిపూర్తి చేయడం, సొంతంగా అక్కడే డిస్పెన్సరీ ఓపన్ చేయడం రెండూ ఏక కాలంలో జరిగిపోయాయి. వృత్తిలోవున్న ఆసక్తి, నన్ను ఇంకా వైద్య సదుపాయాలకు తగిన దోహదం చేయడానికి పరిశోధనలు చేయమని నా మనస్సుప్రోద్బలించింది. ఆసక్తివల్లనైతేనేం - పరోపకారార్థమైతేనేం, నా విధిగా పరిశోధనలు - రాత్రిపూట నా డిస్పెన్సరీలోనే ప్రారంభించాను.

అ రోజు కటికి చీకటిగా వుంది. నా డిస్పెన్సరీ తలుపులు దగ్గరకుమూసి మైక్రోస్కోపులో నా ఎక్స్పరమెంట్ రిజల్ట్సు చూస్తున్నాను. గాఢాంధకారంలా వున్న ఆ చీకట్లో అత్యవసరం వుంటేతప్ప ఏ వ్యక్తి ఇవేళకు వస్తాడంటే నమ్మలేము.

మంచి నిశిత ఆలోచనలో వున్న నాకు గది తలుపులు మీాద టక్! టక్ మని కొట్టడం వినిపించింది. పూర్తిగా పనిలో నిమగ్నుడైయున్నందున యాధాలాపంగా 'లోపలికి రండి!' అన్నాను. ఆ తరువాత తిరిగి నా పనిలో నిమగ్నుడయ్యాను. మెత్తని పాదాల సవ్వడి, వినిపించింది. నా ఎదుటి కుర్చీమీాద ఎవరో వ్యక్తి ఉపవిష్టులైనట్లు శబ్దించింది. పనిలో వుండి కూడా ఎదురుగా వున్న కుర్చీ వంక చూచాను. తెల్లటి పాము కుసునులాంటి బట్టలు, వంటినిండా చీర, ముంచేతికి నల్ల గాజులు, వుండి ముఖంమీాదికి మేలి ముసుగు జారి వుండి, కూర్చున్న అగంన కనిపించింది. ఆమె ఎవరో కాదు. నాలుగేళ్ల క్రిందట పరిచయస్తురాలు - ఆమె.

ఎదురుగా కూర్చున్న నాకు ఆమె మో

ములో అంతకు ముందున్న అపూర్వ కాంతులేం స్పష్టంగా కనిపించలేదు. కన్నుల నుండి అశ్రుధారలు కారడం క్రింద పడడం బొట బొటమని వినిపించింది గాని అశ్రుధారల ప్రవాహపు తీరు, విస్పష్టంగా పరికించ వీలుకాలేదు. మూగనోము పట్టి కూర్చున్న స్వాములవారు లావున్న నన్ను ఆమె ముందు పలకరించింది.

"డాక్టరుగారు! మీ సహాయం అత్యవసరం! తప్పక మీరు సహాయపడాలి!"

"నేనా! యిప్పుడు! అందులో సగం రాత్రప్పుడా!" అన్నాను.

"అవును డాక్టరు! మీరునాకు పూర్వ పరిచయస్తులు. ఇంకెవ్వరు నా అవసరం తీర్చలేరు. ప్రస్తుతం మావారు అతిప్రమాద దశలో వున్నారు. మీరు వెళ్లి వారికి వైద్యంచేసి రావాలి"

"మీరు వెళ్ళి వైద్యం చేయమంటున్నారేం? మీరు అక్కడలేరా? అక్కడికి రారా!"

"కొన్ని కారణాలవల్ల రాలేను డాక్టర్. మావారు, నన్ను విడిచి వుండలేనివారు. కాని పరిస్థితుల ప్రాబల్యంవల్ల విడిచిపోవలసి వచ్చింది. నేను అక్కడికి రాను. మీరు వెళ్ళిరండి!"

"మీరు రారా! రాకుంటే ఆయనపేరు అడ్రస్!"

"మావారిపేరు ఆ పేటలోఎవరిని అడిగి చూడమన్నా వారి భవంతి చూపుతారు! వారి పేరు రామారావుగారు."

"ఇంటి పేరు!"

"నడిమింటివారు!"

"మీ రెందుకు రాలేరు!"

"చాలా కారణాలున్నాయి డాక్టర్! నేను అక్కడ లేకుండా వుంటే కొంతైనా బాగు పడతాడను కొన్నాను. కాని వారింకా నీచ దశలోనికి దిగజారిపోయారు."

"సరే! మీ రెక్కడుంటారు!"

"నేను మళ్ళా ఓ గంటలోపల వస్తాను డాక్టరు డబ్బు ఇవ్వనని భయపడకండి!" అన్నది. సరే! అని నా హాండ్ బ్యాగు సర్దుతున్నాను గది తలుపులు దగ్గర చేర వేసుకొన్నట్లు శబ్దం వచ్చింది. తిరిగి చూసే సరికి అక్కడ ఆమె లేదు.

అన్నీ సర్దుకొని, డిస్పెన్సరీకి తాళం తగిలించి, ఆ చలిలోనే ఆమె యిచ్చిన అడ్రస్ వెతుక్కుంటూ సైకిల్ మీద బయలు దేరాను.

ఆమె చెప్పినట్లు రామారావు వుండేది రెండంతస్థుల మేడ. మేడలో ఏ కోశాన దీపపు కాంతి కనిపించలేదు. గాఢాంధకారం – లోకంలోని - నల్లని

ముసుగు అంతా అక్కడే వాలిందా అన్నట్లు గోచరించింది. ఏవ్యక్తి అచ్చటికి క్రితం పూర్వం అడుగు పెట్టకుంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో తలా తోకా ఎక్కడో కనుక్కోవడం కష్టం. పదిహేను నిమిషాలు కొట్టుకుంటే ఇంటి పనిమనిషి వచ్చి తలుపు తీసింది.

"మీ అయ్యగారున్నారా!" అన్నాను.

"వున్నారు. మేడమీద రెండవగదిలో" అంది.

లైటువేసి ముందుకు దారి తీసింది. ఇంటి వాతావరణం విరాగం చెందిన - వాతావరణంలో కనిపించింది. నేనువెళ్లి చూచేసరికి రామారావు - పక్క మీద లేడు. క్రింద స్పృహ లేకుండా పడున్నాడు. తప్పత్రాగి - మైకంలోవున్న ఆ వ్యక్తిని చూచింది పని మనిషి. రెండడుగులు వెనక్కు వేసింది. నేనే ఏలాగో ఆలాగ అతనిని మంచంమీదకు చేరవేశాను. గంటకు పైగా శైత్యోపచారాలు చేసిన మీదట రామారావుకు కొంచం తెలివొచ్చింది. పక్కన కూర్చున్న నన్ను చూచాడు. "డాక్టరుగారా! మీ రెవరండీ! ఏలా వచ్చారు! మీకు నేను కబురు పంపలేదే!" అంటూ కొంచం ఆశ్చర్యపడ్డారు!"

"రామారావుగారు! మీ ఆరోగ్యం మీ క్షేమం మీరు చూసుకోలేక పోయినా ఆమెకు కావాలి! మీ సుఖమే ఆమె కాంక్షించేదని!" అన్నాను.

"ఆమే! ఎవరండీ?"

"మీ ఆవిడే! మీ భార్య నన్ను పంపింది ఆవిడే నండి! కలతచెందక రేపైనా ఆమెను పిలిపించు కొంటే ధన్యులౌతారు!!" అన్నాను.

"నా భార్య! నా భార్య! మాధవి! అహా! ఆహా! మీకు కనిపించిందా! ఆవిడ నా ప్రస్తుత స్థితికి కారణం. నన్ను విడిపించి ఒంటరిగా పరలోకం యాత్ర చేయడమే నా దుస్థితికి కారణం. పుణ్యాత్ములాలు ఈ పాపిని అనుభవించమంటు వెళ్లిపోయిందేమో! నే నెపుడు ఆమెని కలుస్తానా అని వువ్విళ్ళూరుతూన్నాను! డాక్టర్ నిజం చెవుతున్నారా! అబద్ధం చెప్పుతున్నారా! స్వర్గానికి వెళ్లిన ఆమె తిరిగి వచ్చిందా! అబద్ధం ఆడడం నేర్చుకున్నట్లు! "లేదు!" అని, కొంచం సేపటికి చంటి పిల్లాడిలా ఎక్కి ఎక్కి ఏడ్వ నారంభించాడు. నిజంగా అతనికి మతి స్థిమితం తప్పిందేమో అనిపించింది. అపురూపవతైన భార్య కంటికి కనుపించకుంటే ఆలా, మన స్థిమితం లేదా! అనిపించింది. అతనికి చికిత్సచేసి నా డిస్పెన్సరీచేరాను.

తలుపులు తెరిచి ఎదురుగావున్న టేబులు ముందు కూలబడి "నిజంగా ఆమె చనిపోయిందా? చనిపోయినావిడ నాకేలా కనిపించింది? అతనికి మనస్థిమితం లేదేమో!" అంటూ ఆలోచనలో మునిగిపోయాను. మువ్వలందెల గల్లు గుల్లుమని వినిపించింది. ఎదురుగా తిరిగీ ఆమె నిలిచి వుంది. ఈ సారి ఆమె మోములో సంతోషంస్పష్టంగా కనిపించింది.

"థాంక్సు డాక్టర్! మావారికి మీరు చేసిన ఉపకారానికి చాలా కృతజ్ఞురాలిని, ఇదిగోనండి మీ ఫీజ్ క్రింద ఈ బహుమానం" అంటూ బంగారు చేతిగాజు బల్ల మీద పెట్టింది. నాకు ఆమె చేతులు కనిపించలేను.

"మరి మీవారు! మీరు చనిపోయినట్లు....." ఇంకా నా మాటలు సంపూర్తి కాలేదు. ఎదుటి ద్వారంగుండా కాళ్లుకింద పాదాలులేని పొగమంచులాంటి తెల్లని ఆకారం-తలుపులు దాటిపోయింది. నేను నిశ్చేష్టుడినై వుండిపోయాను.

(ఆంగ్ల కథను ఆధారంగా)

ఏజంట్లు కావాలి!

రాజమహేంద్రవరం, సికిందరాబాద్, హైదరాబాద్, కడప, తిరుపతి-యింకా యితర ప్రదేశాలలో మా పత్రికలు అమ్మబడనిచోట్లలో తమ స్వంత బాధ్యతపై అమ్ముటకు - ఏజంట్లుగా నున్నవారికి రూ. 100/-కు రూ. 20/-లు. కమీషను, ఒక ఫ్రీకాపీ యివ్వబడును.

అడ్వర్టైజుమెంటులను కాన్వాస్ చేయువారికి మంచి కమీషను సదుపాయముల నివ్వగలము.

వివరములకు:

గృహలక్ష్మి కార్యాలయం

రాయపేట, మద్రాసు-14